YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com

13

# తెలుగు నేలను పరిపుష్టి చేసిన యక్షగానం

వంగూరి.స్పందన II బిఏ
డా. లక్కిరెడ్డి హానిమిరెడ్డి ప్రభుత్వ
డిగ్రీ కళాశాల మైలవరం – 521230

## 1.0. ఉపోద్ఘాతం :

యక్షగానం వ్యుత్పత్తి ప్రకారం ఒక యక్షకుడి పాట. ఇక్కడ యక్షకుడంటే ప్రాచీన భారతదేశంలో నివసించే అడవి జాతి మనిషి అని అర్థం వస్తుంధి. యక్షగానం లో నేపద్యం లో హిమ్మేళ నేపద్య సంగీతం సమూహం ఇంకా ముమ్మేళ నృత్య సంభాషణ గుంపు ఉంటాయి. ఈ రెండు గుంపుల సమన్వయమే యక్షగానం. యక్షగాన అనేది కోస్టల్ కర్నాటక జిల్లాలలో ప్రసిద్ధి చెందిన సంప్రదాయ జానపద నృత్యం. యక్షగానాన్ని చూడకుండా కోస్టల్ బెల్ట్ పర్యటన అసంపూర్తిగా ఉంటుంది. ఇది కర్నాటకకు ప్రత్యేకమైన ఒక విస్తృతమైన నృత్య-నాటక ప్రదర్శన. ఇది నృత్యం,సంగీతం,పాత,పండిత సంభాషణలు మరియు రంగురంగుల వేషధారణల అరుదైన కలయిక.

## 2.0. ప్రక్రియ వైవిద్యం :

తెలుగు సాహిత్యం లోని కవితా ప్రక్రియలో నాటక ప్రక్రియకు చెందినదే యక్షగానం. సంస్కృతంలోని దశ రూపాలల్లోని నాటకానికి,ఈ నాటకానికి పోలిక లేధు . ఇది ఆధునిక ప్రక్రియ . ఇందులో ఇతివృతం,పాత్రలు ఉంటాయి. పాత్రలే కథలు నడిపిస్తాయి. భారతీయులు నాటకానికి పెద్దపీట వేసినా ప్రాచీనాంధ్ర సాహిత్యం నాటకాన్ని ఆదరించలేధు. ప్రజలకోసం సృష్టింపబడిన ఆధునిక నాటకం వారి మనోభావాలకు,జీవన విధానానికి అద్దం పట్టింధి-1. నాటకంలో వస్తువు,ఇతివృతం,పాత్రలు,భాష,శ్రావ్యత,దృశ్యత్వం అనే ఆరు అంశాలు ఉంటాయని అరిస్టాటిల్ తో పాటు భరతుడు కూడా అంగీకరించాడు.తెలుగు నాటక రచన

ప్రారంభ వికాసాలను తెలుసుకోవడానికి 1860 నుండి 2000 వరకు గల నాటకరంగ చరిత్రను కాలాలుగా విభజించుకోవాలి -2. "నాటకాంతం హి సాహిత్యం" అని భారతీయులు నాటకానికి ఎంతో ప్రాధాన్యాన్ని ఇచ్చారు. సంస్కృతం లో గొప్ప నాటకాలు కూడా వెలువడ్డాయి.కానీ ఎందువలనో ప్రాచీనాంధ్ర సాహిత్యంలో నాటకం ఆదరణ పొందలేదు. నాటక రచన సాగలేదు.కానీ ఆధునిక కాలంలో ప్రజల కోసం సృష్టింపబడిన మాధ్యమంగా నాటకం ప్రసిద్ధి పొందింధి. ప్రజల మనోభావాలకు జీవన విధానానికి దుర్భరంగా నిలిచింది. నాటకానికి ఆరు ముఖ్యమైన అంశాలు ఉండాలని అరిస్టాటిల్ తెలిపాడు.అవి

1) కధావస్తువు
2) ఇతివృతం
3) పాత్రలు
4) భాష
5) శ్రావ్యత
6) దృశ్వతవం

**3.0. యక్షగానం :**

పండితులు యక్షగానన్ని అనేక రకాలుగా వర్గీకరించారు.

1) మూడలోపాయ యక్షగానం
2) పాడుప్లోపాయ యక్షగానం
3) టెంకుతిట్టు
4) బడుగుతిట్టు
5) బడాబడగుతిట్టు
6) తోలుబొమ్మలాట

పై వాటిలో ప్రధానంగా టెంకుతిట్టు,దడుగుతిట్టు,తోలుబొమ్మలాటలు వంటివి యక్షగానం రకాలుగా చెప్పవచ్చు.

1) **టెంకుతిట్టు**

సంప్రదాయ వైవిధ్యాలలో ఒకటి టెంకుతిట్టు. శైలి,దక్షిణ కన్నడ,కాసరగోడ్ జిల్లా.కుర్గ యొక్క పశ్చిమ భాగాలు మరియు ఊపిపి జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలూ ప్రభలంగా ఉంది.కర్నాటక సంగీతం యొక్క ప్రభావం తెంకుతిత్తులో స్పష్టంగా కనిపిస్తుంది, ఉపయోగించిన మద్దెల రకం మరియు భాగవతికే ఋజువు. శాస్త్రీయ నృత్య అంశాలతో మిళితమైన జానపద కళాలచే యక్షగానం ఎక్కువగా ప్రభావితమవుతుంది. టెంకుతిట్టులో మూడు ఐకానిక్ రంగులు ఉపయోగించబడతాయి. రాజబన్న,కట్ బన్న మరియు స్త్రీ బన్నా.

2) **బాదగుతిట్టు**

బడుగుతిట్టు శైళి ఉత్తర కెనరా మరియు ఉడిపి జిల్లాలలో కుందాపుర నుంచి బైంమారు వరకు ఉత్తర ప్రాంతాలలో ప్రభలంగా ఉంది. బడుగుతిట్టు యక్షగాన పాఠశాల ముఖకవలికలు, మాటుగారికే మరియు ఎపిసోడ్ లో చిత్రీకరించబడిన పాత్రలు తగిన నృత్యాలకూ ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంది. ఇది సాధారణ కర్నాటక చెందేను ఉపయోగించుకుంటుంది. దక్షిణ కన్నడలోని సాలిగ్రామ గ్రామంలో శివరాం కారంత్ యొక్క "యక్షగాన మందిర" ద్వారా బడుగుతిట్టు శైలి ప్రసిద్ధి చెందింది.

3) **తోలుబొమ్మలాట**

అవిభక్త దక్షిణ కన్నడ జిల్లాలో 1910-1915 మద్య కాలంలో బస్రూర్,బార్క్యూర్,కొక్కర్నే,ముడ బిద్రి వంటి ప్రదేశాలలో 30కి పైగా తెగ-తోలు బొమ్మ బృందాలు ఉండేవి.యక్షగాన శైలిలో తోలుబొమ్మలాట యొక్క ప్రదర్శన అత్యంత శైలికృతమైనది మరియు యక్షగాన నియమాలు మరియు ప్రమాణాలకు కచ్చితంగా కట్టుబడి ఉంటుంధి. తోలుబొమ్మలాటలు యక్షగాన యొక్క ప్రత్యక్ష నటులు ధరించే దుస్తులను ధరిస్తారు మరియు అదే విస్తృతమైన మేకప్,రంగురంగుల తలపాగా మరియు భారీ ఆభరణాలను కలిగి ఉంటారు. తోలుబొమ్మలాట చేసే వ్యక్తిని సుత్రధారి అని పిలుస్తారు. యక్షగాన

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com

తోలుబొమ్మలాటలో కంటెంట్ కూడా ప్రధానంగా ప్రాచీన ఇతిహాసల నుండి తీసుకోబడింధి.

**4.0. యక్షగానం ఆదరించిన రాజులు :**

యక్షగానసాహిత్యశాఖకు వసంతకాలము తంజాపురమున సంభావించిది. రాజులైన రఘునాధనాయకుడు , విజయరాఘవనాయకుడు తాము స్వయంగా యక్షగానమలు రచించి వానికి రాజసభా గౌరవము కలిగించిరి.దానిలో విద్వాంసులనేకులు యక్షగానములు రచించిపబూనుకొనిరీ. రఘునాధనాయకుడు వాల్మీకి చరిత్రాది ప్రౌఢ కావ్యమువలేకాక శ్రరుక్మినికృష్ణవిహాయక్షగానం, జానకికకళ్యానచాటు కావ్యములను రెండు కృతులు రచించెను. ఈ రెండును మృగ్యములగుట ఈతని యక్షగానముల రచనా పద్ధతి ఎలాంటిధో చెప్పుటకు వీలులేకున్నది.-4

ఇతని కుమరుడు విజయరాఘవనాయకుడు తాను స్వయంగా యక్షగానము రచించుటేగాక తన యాస్తానకవుల చేత యక్షగానములు రచింపజేసేను.అతడు తన కొలువున నట్టువలళేయములచేత వీనిని ప్రదర్శింపజేయవాడు.ఈయన రచనలో యక్షగానం చాలా మార్పులు పొంది పొంది ప్రదర్మినానుకూల్యమును సంతరించుకొన్నది. ఇతడు అతిగిటతిసాహితేప్రీతి కలవాడు.నాట్య విద్యావిడగ్ధుడు. ఇతని రచనలలో షష్ట్యంతములకు మారుగా కై వారము ప్రవేశించినది.-5

గ్రంధాంతమున భారతవాక్యము చేరినది. ఈ రచనలో ప్రబంధముల ప్రాభల్యము వలన నాయిక విరహవేదన, శిశిరోపచారములు, యన్మాదపూజ, చంద్రాదుల ముపూలంభనము, రాయభారం మొదలైన యుగములు చేరినవి. ఊళాప్రబంధ ప్రభావమున నాయకుడు సవరింపముగా బయలు వేదాలు పౌరకాంతలు చూచుట అండొకతే మోహపరవశమగుట ప్రవేశించింధి. ఇతని రచనలో రూపకత్వాలక్షణము క్రమముగా పెంపొంది యక్షగానమున గీయత్వధర్మము తగ్గిపోబోచినది. సంభాషణములు పదమూన – ముఖ్యముగా పాత్రోచిత భాషలో-సంతరింపబడినవి.6

## 5.0. యక్షగానం-నాటిక-ఇతివృత్త ప్రాధాన్యత :

కొన్ని దశబ్దాల క్రితం వరకు యక్షగానం వంటి సంప్రదాయాలు , కళలకు ప్రజల ఆదరణ ఉండేది. కళాకారులకు గౌరవంతో పాటు వారి జీవనానికి ఎటువంటి లోపాము ఉండేధి కాదు. కళాకారులు సుఖంగా జీవించేవారు. కళను నమ్ముకొని,కళ మాత్రమే జీవిత పరమార్ధంగా భావిస్తూ, కాళోపాసన చేసే కళాకారులు ఎందరో ఉండేవాళ్లు. కానీ కాలక్రమంలో ప్రజల ఆలోచనల్లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి.కొత్త కొత్త సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయి.సినిమాలు,టెలివిజన్ వంటి ప్రసార మాధ్యమాలు వచ్చాయి. వాటి ప్రభావంతో ప్రజల అబిరుచుల్లో మార్పులు.దానితో సంప్రదాయ కళలమధ్య చిన్న చూపు ప్రబలింది. ఆదరణ తగ్గింధి. అంతేగాక కళ కోసం కాదని, కళ సమాజం కోసమానే సిద్ధాంతం ప్రభాలమయింధి.కళాకారులకు కూడా ధనసంపద పట్ల మోజు పెరిగింధి. కళ పట్ల అంకిత భావం పోయి , కళ ఎంత దిగజారిపోయిన, ఆదాయమే ముక్యమనే ఆలోచన ప్రభలింది.

1) భట్టు - కూచిపూడి కళాకారుడు-గురువు

2) ప్రహ్లాదుడు - భట్టు కుమారుడు

3) కేశవవర్మ - భట్టు సోదరుడు

4) కేతిగాడు - కళాకారుడు

5) మద్దెల సుబ్బయ్య - భట్టు కు యక్షగాన ప్రదర్శనలో తోడుగా నిలిచేవాడు.

6) ప్రేక్షకులు - నాటక ప్రేక్షకులకు ప్రతినిధి

7) సత్యభామ - యక్షగాన ప్రదర్శనలో కనిపెంచే పౌరాణిక

8) యక్షుడు

9) వినాయకుడు (పాత్రలు) – భట్టు అభిమానించే పాత్రలు

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-185/1, Ramakrishna Colony,

**6.0. ముగింపు :**

కళను నమ్ముకొని కళను బ్రతికించడమే పరమర్థమాని భావించే కళాకారుల జీవితాలు బజారున పడ్డాయి. కళాకారులను ఆశ్రయించుకొని బ్రతికేవరికి జీవనోపాధి కరువైంది. ఇటువంటి స్థితిలో కళాకారులు ఏం చేయాలి ? ప్రజల కర్తవ్యం ఏమిటి? ప్రభుత్వ భాద్యత ఎంత? అనే అంశాలు ఆలోచించవలసిన సమయం వచ్చింది .

**7.0. పాదసూచికలు :**

1) ఆధునిక తెలుగు సాహిత్యం, డిగ్రీ మొదటి సంllరం- పుటసంఖ్య-173.

2) ఆధునిక తెలుగు సాహిత్యం, డిగ్రీ మొదటి సంllరం- పుటసంఖ్య-177.

3) ఆధునిక తెలుగు సాహిత్యం, డిగ్రీ మొదటి సంllరం- పుటసంఖ్య-177.

4) యక్షగానం వాఙ్మయము – పుటసంఖ్య-12.

5) యక్షగానం వాఙ్మయము – పుటసంఖ్య-12.

6) యక్షగానం వాఙ్మయము – పుటసంఖ్య-13.

**8.0. ఆధారగ్రంధాలు :**

1) యక్షగానం వాఙ్మయము, ఆచార్య బిరుదు రాజు రామరాజు, ప్రాచీనాంధ్ర గ్రంథములు, లెనిన్ సెంటర్ , విజయవాడ – 2.

2) ఆధునిక తెలుగు సాహిత్యం, డిగ్రీ మొదటి సంllరం, విజియస్ పబ్లికేషన్స్ , అమలాపురం.

3) తెలుగు పొడుపుకతలు, ఆచార్య కాశిరెడ్డి వెంకటరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర, తెలుగు అకాడమీ, హైదరబాద్.

4) తెలుగు ప్రక్రియ వైవిధ్యం డాll. జో.వెం.సత్యవాణి , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర, తెలుగు అకాడమీ, హైదరబాద్